## పాడి పంటలను ప్రోత్సహించేందుకు

# పటిష్ట చర్యలు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల
- విజయ డైరీకు నీటిసరఫరాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- విజయ డైరీ ఆధునీకరణ ప్రణాళికలు రూపొందించాలి
- ఖమ్మం విజయ డైయిరీ యూనిట్ తనిఖీ చేసి, 15వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 22:** పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంగళవారం ఖమ్మం విజయ డైయిరీ యూనిట్ తనిఖీ చేసి,15వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం 1975 లో విజయ డైయిరీ యూనిట్ ప్రారంభమైందని, ప్రస్తుతం ఆ భవనం వెంటనే రెనోవేషన్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విజయ డైరీ యూనిట్ నందు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా బయట నుంచి విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, మంచి నీరు కూడా మున్సిపాల్టీ నుంచి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విజయ డైరీ చుట్టుపక్కల కాలనీలోని డ్రైన్లు సంస్థలోకి వస్తున్నాయని, దీని కోసం డ్రైన్ డైవర్షన్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై కార్యాచరణ చేయాలని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో విజయ డైరీ చిల్లింగ్ యూనిట్ల ఆధునీకరణ కోసం కూడా చర్యలు



తీసుకోవాలని అన్నారు. మన రాష్ట్రంలో పాడి ఉత్పత్తులు తగ్గి పోవడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి పాలు తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, యూరియాతో తయారు చేసే కల్తీ పాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ పెరగాలని మంత్రి తెలిపారు. విజయ డైరీ ఆధునీకరణ, ఖర్చు తగ్గించి ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, విజయా డెయిరీ సమస్యలపై అధికారులతో సమీక్ష చేస్తామన్నారు. నీటి సరఫరా, సానిటేషన్ పై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. భవనం పాతది కావున, ప్రత్యామ్నాయంగా ఎక్కడికైనా షిఫ్ట్ చేయొచ్చా చూస్తామన్నారు. టైం బాండ్ కార్యాచరణ ప్రణాళిక చేసి విజయా డెయిరీ కి పూర్వ వైభవం తెస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూలి పాడి,




పంట ఉన్న గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని అన్నారు. పంటతో పాటు పాడి ఉంటేనే మనం గ్రామాలు కళకళలాడుతున్నాయని, ప్రైవేట్ అమూల్, హెరిటేజ్ కంటే మెరుగైన ధరలను విజయ డైరీ ద్వారా పాడి రైతులకు అందిస్తున్నామని, ప్రతి రోజూ 5 లక్షల లీటర్ల పాల సేకరణ చేస్తున్నామని అన్నారు. 10 ఎస్.ఎన్.ఎఫ్ వస్తే 85 రూపాయలు దేశంలో అధిక రేటు అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజూ 50 వేల లీటర్ల పాలు సంక్షేమ శాఖ ద్వారా తల్లులకు, 50 వేల లీటర్ల పాలు పిల్లలకు అందిస్తున్నామని అన్నారు. 20 వేల లీటర్ల పాలు ప్రాసెస్ చేసుకునేలా నూతన ప్లాంట్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. పాత ప్లాంట్ కు నీటి సరఫరా చేయగలిగితే మెరుగ్గా పని చేస్తామని అన్నారు. అనంతరం మంత్రివర్యులు కొత్తగూడెం ఎస్సీ కాలనీ నందు 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు, ఖమ్మం నగరం 15వ డివిజన్ లోనీ కొత్తగూడెం వెటర్నరీ హాస్పిటల్ రోడ్డు నందు 25 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు క్రొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డిఓ నర్సింహరావు, విజయా డెయిరీ డిడి రవికుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# నవభూమి

## జిల్లా అనుబంధం

22 జులై,2025 మంగళవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in

## ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు

# సమన్వయంతో పనిచేయాలి

- భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు
- రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య లేకుండా చర్యలు
- బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి పటిష్ట కార్యాచరణ
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మంత్రులు నిర్వహించిన
- వీసిలో కలెక్టర్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

4

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 22:** ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు సీఎస్ కే. రామకృష్ణారావులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మంత్రులు వీడియో సమావేశం ద్వారా సమీక్షిస్తూ కలెక్టర్ లకు పలు సూచనలు జారీ చేశారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జూలై నెలాఖరు నాటికి నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో విద్యార్థులకు అందించే





ఆహార నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. 200 కోట్ల ప్రయాణాలు మహిళలు ఉచితంగా బస్సులలో చేసినందున బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్ డిపోలలో, 341 బస్ స్టేషన్లలో సంబరాలు ప్రత్యేక కార్యక్రమంలో నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పిలుపునిచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,కామేపల్లి, ఇల్లందు, సింగరేణి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ఇబ్బంది ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సత్తుపల్లి మండలానికి ముల్కలపల్లి నుంచి ఇసుక తెచ్చుకునేలా సమన్వయంతో పని చేస్తామని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఖమ్మం జిల్లాలో





## విజయవంతంగా టియుఎఫ్ ఛలో గన్ పార్క్





**కొత్తగూడెం జులై 22 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాద్ గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం తలపెట్టిన శాంతి దీక్ష భారీగా విజయవంతం అయింది. ఈ కార్యక్రమానికి టి యు ఎఫ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు యండి. మంజూర్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు మసూద్ ఆధ్వర్యంలో భారీగా ఉద్యమకారులు తరలి వెళ్ళారు. ఏ ప్రభుత్వం అయినా ఉద్యమకారులను, ఉద్యమకారుల అంశాలను కేవలం ఓటు రాజకీయాలకోసమే వాడుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ స్వయంగా ప్రకటించిన ఉద్యమకారుల సంక్షేమం గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని, ఇంకా ఎంతమంది ఉద్యమకారులు చస్తే అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకూ టి యు ఎఫ్ ఆధ్వర్యంలో అనేక రకాలుగా వినతులు చేశామని ఇక వినతులు ఉండవని ఉద్యమమే ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ జిల్లా కార్యదర్శి ఇజ్జగాని రవి గౌడ్, నాయకులు అంగోత్ సురేష్ నాయక్, జల్లారపు నాగేశ్వరరావు, కళ్యాణ్ , పాషా, మాథ్యూస్, మౌలానా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దాశరథి జయంతి వేడుకలు



**అశ్వారావుపేట టౌన్ జూలై 22 నవభూమి:** తెలంగాణా కవి దాశరధి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పుల్లయ్య, దుర్గయ్య ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత అధ్యక్షతన జరిగిన జయంతోత్సవసభలో ఆమె మాట్లాడుతూ జన్మజన్మల బూజు నిజాం అంటూ నాటి నిజాం పాలనపై ఎక్కుపెట్టిన అస్త్రంలా విమర్శలు గుప్పిస్తూనే నాతెలంగాణా కోటిరతనాల వీణ అంటూ తెలంగాణా కలను సాకారం చేయాలని కోరుతూ నిద్రాణమై ఉన్న తెలంగాణా సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప కవి అని అన్నారు. ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా జీవిస్తున్న కాలంలో కలిగిన కష్టాల తిమిరంతో సమరం చేసి అగ్నిధారలు కురిపించినన కవి దాశరధి అని, తాత్విక చింతనకు ఆయన రాసిన గాలీబ్ గీతాలు అద్దం పడతాయని, సర్వమానవ సౌభ్రాతృత్వం ఆయన కవిత్వ సిద్ధాంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## అమ్మ మ్యాట్రిమోనీ మీడియేటర్స్ అసోసియేషన్
# ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటుంది

- సమాజంలో మధ్యవర్తి గౌరవించబడేలా కృషి చేస్తుంది
- అసోసియేషన్ చైర్మన్ బి ఎం అర్జున్ రావు







**ఖమ్మం రూరల్, నవభూమి, జూలై 22 :** అమ్మ మ్యాట్రిమోనీ మీడియేటర్స్ అసోసియేషన్ ఆపదలో ఉన్న వారికి సహాయ పడటంతో పాటు సమాజంలో మధ్యవర్తి గౌరవించబడేలా కృషి చేస్తుందని అసోసియేషన్ చైర్మన్ బి ఎం అర్జున్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని రెడ్డిపల్లి లో గల ఖమ్మం మారెమ్మ ఫంక్షన్ హాల్ లో అమ్మ మ్యాట్రిమోనీ మీడియేటర్స్ అసోసియేషన్ రెండవ ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీలను వేసి మాట్లాడారు. ఆల్ ఇండియా మ్యారేజ్ బ్యూరోస్ జేఏసీ రెండు రాష్ట్రాల వారధి అమ్మ మధ్యవర్తుల సంఘం అన్ని జిల్లాలో విస్తరించినట్టు తెలిపారు. అమ్మాయి, అబ్బాయి తరపున ఇరు వర్గాల మధ్య సంబంధం కుదిరించే విషయంలో సమన్వయ పరచడం, సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవడం, ఇబ్బందుల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించడం, సమాజంలో మధ్యవర్తి గౌరవించబడేలా కృషి చేయడం, మ్యారేజ్ బ్యూరో వ్యవస్థకు గుర్తింపు వచ్చేలా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో

అమ్మ మ్యాట్రిమోనీ మీడియేటర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట, కొత్తగూడెం, భద్రాద్రి, నలగొండ జిల్లాల నుంచి పాల్గొన్నారు.

## వికలాంగుల మహా గర్జన సన్నాహక సదస్సును జయప్రదం చేయండి

- మంద వెంకటేశ్వర్లు మాదిగ
- దివ్యంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి



**గుండాల జులై 22 నవభూమి'** గుండాల మండలం ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన దేపంగి రమణయ్య మాదిగ, మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి వికలాంగులు మరియు చేయుత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో తరలిరావాలని కొత్తగూడెం క్లబ్బులో జరిగే వికలాంగుల మరియు చేయూత పింఛన్దారుల మహా గర్జనకు సన్నాక సదస్సుకు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు హాజరవుతున్నందున పిలుపునిచ్చారు. 24-జులై 2025 జరిగే వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాక సదస్సు కు అధిక సంఖ్యలో వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలకు పింఛన్ పెంచాలని ఉద్దేశంతో సభా కార్యక్రమానికి వచ్చేయుచున్నారు. కనుక మండలంలోని అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు రాగలరని కోరుచున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల అధ్యక్షులు బొమ్మెర నాగేశ్వరరావు మాదిగ, కొండ్రు లక్ష్మీనారాయణ మాదిగ, కొప్పుల బాబు మాదిగ, కొప్పుల సమ్మయ్య మాదిగ, కొప్పుల ముత్తయ్య మాదిగ, కొప్పుల కన్నయ్య మాదిగ,నారాందాస్ నవీన్ మాదిగ, బొమ్మెర లాలూ ప్రసాద్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రజల రవాణా సౌకర్యం కోసం బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**దమ్మపేట జూలై 22 నవభూమి:** అభివృద్ధే ధ్యేయంగా జారె ఆదినారాయణ మంగళవారం దమ్మపేట మండలంలో రూ. 8.42 కోట్ల విలువైన బీటీ రోడ్ల అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గిరిజన గ్రామాల మధ్య కనెక్టివిటీ మెరుగుపరిచే ఈ రోడ్లు ప్రజల రాకపోకలకు చాలా ఉపయోగకరంగా మారనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం వారి అవసరాలను తీర్చడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తూ నియోజకవర్గంలో బీటీ,సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా చేపట్టి పల్లె ప్రజలకు ప్రయాణాలను మెరుగు పరుస్తుందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు ఉపయోగపడే విధంగా గ్రావెల్ రోడ్లును అభివృద్ధి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రవీంద్రరెడ్డి, ఎంపీఓ రామారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ సాగర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లెందు సిఐ బత్తుల సస్పెన్షన్ ఎత్తివేత, టేకులపల్లి సిఐగా పోస్టింగ్, ఇల్లెందు సిఐగా తాటిపాముల సురేష్





**ఇల్లెందు / టేకులపల్లి జులై 22 నవభూమి ప్రతినిధులు:** ఎన్ ఆర్ ఐ భర్త చేతిలో మోసపోయి, అత్తింటి వేధింపులకు గురైన కోడలికి న్యాయం చేయబోయి ఇటీవల సస్పెన్షన్ గురైన ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ కు ఎట్టకేలకు న్యాయం జరిగింది. మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ కు, ఇదే సబ్ డివిజన్ లోని టేకులపల్లి సిఐ గా పోస్టింగ్ ఇచ్చారు. టేకులపల్లి సిఐ గా పనిచేస్తున్న తాటిపాముల సురేష్ ను ఇల్లెందు సిఐ గా బదిలీ చేశారు. ఇరువురు కూడా ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గం, ఇల్లెందు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోనే ఇల్లెందు, టేకులపల్లి సిఐ లు అటుఇటుగా బదిలీలు జరగడం విశేషం.

## భట్టి విక్రమార్క కృషితో మండలానికి మహర్దశ



**ఎర్రుపాలెం,నవభూమి,జూలై 22 :** డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషితో ఎర్రుపాలెం మండలానికి మహర్దశ వచ్చిందని బనిగండ్లపాడు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమిరెడ్డి రామిరెడ్డి అన్నారు.ఎర్రుపాలెం మండలానికి కోట్ల రూపాయలు నిధులుమంజూరుచేసిఎన్నో అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టారని తెలి పారు.గ్రామాల్లో అంతర్గత రోడ్లు,లింక్ రోడ్ల కు ప్రాధాన్యత ఇచ్చారనితెలిపారు.గ్రామా లలో విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఆటంకాలు లేకుండా నూతన విద్యుత్ లైన్లను, స్తంభాల ఏర్పాటుకు నిధులు మంజూరుచేసి నిరంతరం కరెంటు అందించే విధంగాచర్యలు చేపట్టారని కొనియాడారు. మంగళవారం మధిరలోని భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో మండల నాయ కులు శీలం శ్రీనివాస రెడ్డి,దేవరకొండ రాజీవ్ గాంధీలతో భట్టి విక్రమార్కను కలిసి ఆయన కుటుంబ సభ్యుల చిత్ర పటాన్ని అందించారు.

## నేడు కొత్తగూడెంకు మంత్రి తుమ్మల



**కొత్తగూడెం జులై 22 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఉదయం 10 గంటలకు కొత్తగూడెం ఎర్త్ యూనివర్సిటీ క్యాంపస్, మెడికల్, ఇంజనీరింగ్ కాంప్లెక్స్ ను సందర్శించి అక్కడి వైస్ ఛాన్సులర్లతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. అనంతరం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడున్నర గంటల వరకు శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాలను పరిశీలించనున్నారు. అక్కడ నుండి కొత్తగూడెం భవిత కేంద్రం పరిశీలన అనంతరం ఆరున్నర గంటలకు కేజీబీవీ పాఠశాలలలో ఆకస్మిక తనిఖీ చేపట్టనున్నారు.అనంతరం బూర్గంపాడు టి జి ఆర్ జి ఐ ఎస్ లో పాఠశాల పరిశీలన, విద్యార్థులు, సిబ్బందితో సమీక్ష సమావేశం రాత్రి బస చేయనున్నారు

# సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**టేకులపల్లి జులై 22 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండలం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత, సిబ్బంది హాజరు, రోగుల రిజిస్టర్లు, డాక్టర్ల హాజరు పత్రాలు, ల్యాబ్, ఔషధ నిల్వల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానిక కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ముత్యాలంపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, శుభ్రత, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి పాఠ్య పుస్తకాలు, నోట్‌బుకులు పరిశీలించి, వారికి తెలుగు భాషలో రాయడం, చదవడం ప్రత్యక్షంగా పరీక్షించారు. విద్యార్థుల చేతిరాతను పరిశీలిస్తూ వారితో ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు, భవిష్యత్తులో ఏం అవ్వాలనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ, విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంచేలా బోధన సాగాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు కలిగేలా వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తరగతుల్లో విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచే విధంగా తరచూ అధ్యయనం కొనసాగించాలని అన్నారు. అదే విధంగా పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, తాగునీటి సదుపాయం, విద్యుత్, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులను ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు అధికంగా ఉండటం పాఠశాల తరగతులు సరిపోవడంలేదని పరిశీలించిన కలెక్టర్ అదనపు తరగతి గదుల నిర్మాణానికి తగిన ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు

# జమాయిల్ ప్లాంటేషన్ మహిళా కార్మికుల సమస్యపై ఐటీసీ యాజమాన్యం స్పందించాలి

■ బిజెపి నాయకులు డిమాండ్





**బూర్గంపాడు జులై 22 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీసీ పీఎస్‌పీడీ సారపాక యూనిట్‌లోని బిపిఎల్ కర్మాగారంలో జమాయిల్ ప్లాంటేషన్లో పనిచేస్తున్న మహిళా కార్మికులు అనారోగ్య సమస్యల కారణంగా విధుల్లో కొనసాగలేని పరిస్థితిలో ఉన్నారు. 2018 సంవత్సరంలో ఐటీసీ ప్లాంటేషన్ యూనిట్, జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరంగల్, కార్మికుల సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం, ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులకు తగిన నష్టపరిహారాన్ని చెల్లించి, సేవల నుంచి వారికి గౌరవవంతమైన విరమణ కల్పించాల్సి ఉంది. ఈ అంశంపై సంబంధిత అధికారుల దృష్టిని ఆకర్షించేందుకు, మైబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు ప్రొఫెసర్ శ్రీ అజ్మీరా సీతారాం నాయక్ ఆధ్వర్యంలో మహిళా కార్మికులతో పాటు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ నాయకులు భూక్య వెంకట్ నాయక్, సీతారాం నాయక్, దోమల రమేష్ కలిసి వినతిపత్రం సమర్పించారు. తదుపరి, మాజీ ఎంపీ సీతారాం నాయక్ నేతృత్వంలో, జాయింట్ లేబర్ కమిషనర్ వరంగల్ ని కలిసి మరోసారి వినతిపత్రాన్ని అందజేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్య పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, మహిళా కార్మికుల జీవిత భద్రత, ఆర్థిక స్థిరత కోసం ఐటీసీ యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# గృహిణిపై హత్య ప్రయత్నం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**ఎర్రుపాలెం,నవభూమి,జూలై 22 :** మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామంలో సోమవారం రాత్రి గృహిణిపై హత్యా ప్రయత్నం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం రమేష్ కుమార్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలు మొలుగుమాడు గ్రామానికి చెందిన రేళ్ళ చర్ల పద్మావతి(56)భర్త సత్యనారాయణ అదే గ్రామానికి చెందిన రేళ్లచెర్ల శ్రీనివాస రావు(28) తండ్రి నరసయ్య అనే వ్యక్తి తన అవసరాల నిమిత్తం 50 వేల రూపా యలు అప్పుగాతీసుకునిఇవ్వక పోవడం తో పద్మావతి ఆ డబ్బులు ఇవ్వాలని గట్టిగా అడగడంతో ఆమెను ఎలాగైనా చంపాలని ఆమె ఒంటరిగా ఉండటం తెలిసిన శ్రీనివాసరావు సోమవారం రాత్రి పద్మావతి ఇంటిలోనికివచ్చి ఆమె ముఖం పై దిండు అదిమిపెట్టి హత్య ప్రయత్నం చేశాడని ఎస్ఐ తెలిపారు.దీంతో ఆమె కేకలు వేయగా శ్రీనివాసరావు పారిపోయా డని తెలిపారు.పద్మావతి మంగళవారం పోలీస్ స్టేషన్ లో శ్రీనివాసరావుపై ఫిర్యా దు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు పుట్టినరోజు వేడుకలు



**రుద్రంపూర్ జూలై 22 నవభూమి:** కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులతో కలిసి జి.ఎం కు పూల బొకే, శాలువాతో హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ జిఎం శతాధిక పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ఆ దేవుని కృపతో కొత్తగూడెం ఏరియాను ఉత్పత్తి ఉత్పాదలో ముందు వరుసలో నిలబెడతారని ఆశిస్తూ, ఇంకా రానున్న రోజులలో సేఫ్టీ తో కూడిన ఉత్పత్తి తో కొత్తగూడెం ఏరియాని నెంబర్ వన్ స్థాయిలో నిలబెడతారని కోరుకుంటూ ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బూటిక రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, సెంట్రల్ మరియు బ్రాంచ్ సెక్రటరీ సకినాలు సమ్మయ్య, కాసర్ల సమ్మయ్య, సీతారామరాజు, కల్వల శ్రీనివాస్, వై రవి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హమీద్, వెంకటస్వామి, గుత్తుల నవీన్, పృథ్వీరాజ్, వేణు, ప్రవీణ్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సింగరేణి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన, ఎడ్యుకేషనల్ జి.ఎం మురళీధర్ రావు



**మణుగూరు జూలై 22 నవభూమి:** సింగరేణి ఉన్నత పాఠశాల పి.వీ కాలనీ మణుగూరు పాఠశాలను ఎడ్యుకేషనల్ జి. యం. మురళీధర్ రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతిని గురించి చర్చించారు. పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్స్, స్పోర్ట్స్ రూమ్, లైబ్రరీ లను తనిఖీ చేశారు, పాఠశాలకు అవసరమైన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ ఖచ్చితమైన సమయపాలన పాటించాలని, సింగరేణి యాజమాన్యం అందిస్తున్న సదుపాయాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఈ సందర్భంగా సూచించారు. పదవ తరగతి ఉపాధ్యాయులతో సమీక్ష చేస్తూ గత సంవత్సర ఉత్తీర్ణత శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా అంతకన్నా ఎక్కువ కష్టపడి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమేష్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం వేణు, సీనియర్ ఉపాధ్యాయులు మస్తానయ్య, కృష్ణ బాబు ఉన్నారు.

# త్యాగానికి తెలుపు శాంతికిఆకుపచ్చ

**కుత్బుల్లాపూర్ - జూలై 22:(నవభూమి ప్రతినిధి)** జాతీయ పతాక దినోత్సవంను సూరారం డివిజన్, రాజీవ్ గాంధీ నగర్ లోని గీతాంజలి హై స్కూల్ లో జరిపారు. ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్షుమదు బాబుచికిలే మాట్లాడుతూమనతెలుగువాడైన పింగళి వెంకయ్య సృష్టించిన పతాకాన్ని రాజ్యాంగ సభ జులై 221947న అమోదించింది. కాషాయం త్యాగానికి, తెలుపు శాంతికి, ఆకుపచ్చ అభివృద్ధికి గుర్తు అన్నారు.

# రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవు

- దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి
- ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలు పరిష్కరించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదు
- లబ్దిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**కొత్తగూడెం జూల్కై 22 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాద్యత జిల్లా కలెక్టర్లదేనని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్, అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిపీవోలకు, జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకొని పకడ్బందీగాపరీక్ష నిర్వహించాలన్నారు. ఇంటి నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు

పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమ్మెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏ సమస్య రాకుండా చూడాలని అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని,ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్-1,ఎల్-2, ఎల్-3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నాకూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను ముందుగానే గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. 2 బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి నుండి కలెక్టర్ జితేష్ వి పాటిల్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జీతేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ఒకవేళ తిరస్కరణకు గురైతే దానికి గల కారణాలను పొందుపరచాలని అధికారులను ఆదేశించారు.ఐదు రోజుల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పూర్తి వివరాలు నివేదికలు అందజేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై నిర్మాణం మొదలు పెట్టని వారిని గుర్తించి త్వరితగతిన నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ నిన్న నిర్మాణానికి అవసరమైన సిమెంటు,స్టీలు ధరలు నియంత్రించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దసలవారీగా డబ్బులు జమ అయ్యే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అలసత్వం ప్రదర్శించరాదని అధికారులను హెచ్చరించారు. వన మహొత్సవం కార్యక్రమంలో భాగంగా వనమహొత్సవ లక్ష్యాలను త్వరితగతిని పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులు సహకారంతో విస్తృతంగా తాటి చెట్లు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ,పిడి హౌసింగ్ రవీంద్రనాథ్,షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి అనసూయ,బీసీ సంక్షేమ అధికారి ఇందిరా,విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వయోభార సమస్యలతో వృద్ధురాలు బలవన్మరణం

**జూలూరుపాడు, జూలై 22 (నవభూమి ప్రతినిధి)–** మండల పరిధిలోని పంతులు తండా కు చెందిన గుగులోతు కాంతి (70) వృద్ధురాలు వయోభారం వలన తన పనులు తాను చేసుకోలేక మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతూ, ఇంట్లో ఎవరూ లేని సమయంలో శుక్రవారం పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా, వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు గమనించి ఆమెను చికిత్స కొరకు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి చికిత్స చేయిస్తుండగా వైద్య చికిత్స పొందుతూ మంగళ వారం మరణించినట్లు మృతురాలి కుమారుడు శ్రీను ఫిర్యాదు మేరకు జూలూరుపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కనకపుడి దయానంద్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# యూరియాను బ్లాక్‌లో అమ్ముతున్న దళారులపై చర్యలు తీసుకోవాలి

## అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్




**జూలూరుపాడు, జూలై 22 (నవభూమి ప్రతినిధి)–** వ్యవసాయ సీజన్ మొదలైనది.మొక్కల పెరుగుదలకు సరిపడ యూరియా ఎరువులు కోసం రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని తక్షణమే సబ్సిడీ పై సరఫరా చేయాలని ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బాణోత్ ధర్మా డిమాండ్ చేశారు. మంగళ వారం అఖిల భారత ఐక్య రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు సేద్యం చేస్తున్న పంటలకు సరిపడ యూరియా ఎరువులు రైతులకు అందించాలని అధికారులను కోరారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అరకొరగా అందిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.బ్లాక్ లో నిల్వ ఉంచుకొని అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తున్న దళారీ వ్యవస్థను అరికట్టాలని రైతులకు సబ్సిడీపై ఎరువులు వ్యవసాయ పనిముట్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల వీరభద్రం,తోటకూరి నరేష్, బైరు వెంకటేశ్వర్లు, కళ్యాణ్,మల్లం వెంకటేశ్వర్లు, గిరిజన నాయకులు లకావతు నాగేశ్వరావు, బానోతు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే పేదోళ్ల కలల సహకారం

**కారేపల్లి, నవభూమి, జూలై 22:** ఆపదలో ఉన్నబాధిత కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని మాట ఇచ్చి నిలుపు కున్నామని కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ) అన్నారు. మంగళవారం కారేపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ని చేపట్టారు. కారేపల్లి బీసీ కాలనీకి చెందిన రావుల రాఘవులు మూడేళ్ల కిందట కిడ్నీలు ఫెయిల్ కావటంతో మంచానికే పరిమితమై దిక్కు తోచని స్థితిలో ఉన్నాడు. ఇద్దరు ఆడపిల్లలు చదువులు కొనసాగించలేక, ఉండటానికి ఇల్లు లేకుండా ఉన్నాడు. కూలి నాలీ చేసుకుంటేనే పూటగడిచే దీనస్థితిలో మెరుగైన వైద్యం చేయించుకోలేక ఆ కుటుంబం వేదనకి గురైంది. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు మేదరి టోనీ నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చి ఆర్థికంగా సాయం అందించారు. ఇదే క్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి హక్కు పత్రాన్ని రాఘవులు భార్య రమాదేవి కి అందజేశారు. ఇచ్చిన మాట నిలుపుకున్న మేదరి టోనీ ని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ తాజుద్దీన్, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.



# ట్రైబల్ మ్యూజియంను సందర్శించిన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు

**భద్రాచలం జూలై 22 నవభూమి ప్రతినిధి:** నేటి తరం గిరిజన బాల బాలికలకు తాతల కాలంలో ఆచరించిన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు తెలుసుకునే విధంగా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు అన్నారు.

మంగళవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న బాలుర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 600 మంది మరియు 24 మంది ఉపాధ్యాయులు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్షుణ్ణంగా తిలకించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు




ఏర్పాటు చేయడంతో పాటు వాటి చరిత్రను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగులో ముద్రించి ప్రదర్శించడం వలన విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. పాఠశాలలకు మ్యూజియం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అవకాశం కల్పించి విద్యార్థులకు ఆటవీడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి



పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, గిరిజన వంటకాలు చాలా అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ఆదివాసి గిరిజనుల సంస్కృతి భాష గిరిజనుల వేషధారణ కనుమరుగు కాకుండా కోయ భాషను తాను నేర్చుకొని భాష యొక్క అంతర్యాన్ని గిరిజనులు మరిచిపోకుండా అందరూ ఆచరించే విధంగా ఆయన చేస్తున్న కృషికి మా పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నం, నాగేశ్వరరావు, చెన్నారావు, శివ ప్రసాద్, రమేష్, నరేందర్ మ్యూజియం నిర్వహకులు మాధవి, చలపతిరావు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# టిఎల్ పేటలో ఘనంగా బోనాలు సంబరాలు

## నృత్యాలతో అలరింపజేసిన శివసత్తులు

**ఏనుకూరు, నవభూమి,జూలై 22 :**మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గ్రామంలో ఆదివారం బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి. ఉదయాన్నే గ్రామదేవతలైన ముత్యాలమ్మ, బొడ్రాయి, ఆంజనేయస్వామి, మైసమ్మ అమ్మవార్లకు మహిళలు, చిన్నారులు ఊరేగింపుతో వెళ్లి జలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో మహిళలు తమ ఇళ్లలో పాలు పొంగిళ్లతో బోనాలు తయారుచేసి ఎత్తుకొని వచ్చి రామాలయం వద్దకు చేరుకున్నారు. గ్రామంలో రాజా గురుస్వామి ఆధ్వర్యంలో శివ సత్తులు రామాలయం నుండి బోనాలతో బయలుదేరి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల తో గ్రామంలోని బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతీ బజార్ నుండి ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. అక్కడినుండి ఊరేగింపుగా బొడ్రాయి వద్దకు చేరుకొని బోనం సమర్పించారు. అనంతరం పక్కనే ఉన్నటువంటి ఆంజనేయస్వామికి బోనం ఆరేగింపు చేశారు. ఆంజనేయస్వామి గుడి, చెరువుకట్టపై వేచి ఉన్న కట్ట మైసమ్మ వద్దకు చేరుకుని బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా శివసత్తులు బోనాలు ఎత్తుకుని వచ్చిన మహిళతో కలిసి వారు చేసిన నృత్య ప్రదర్శనలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎల్లంకి లక్ష్మీ నరసయ్య,ఇల్లూరి ఆదినారాయణ, పాశం శ్రీనివాసరావు, లక్ష్మీ శెట్టి నాగయ్య, సింహచలం,బీరెల్లి కృష్ణార్జున, జుజ్జూరి వెంకటేశ్వర్లు, మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# 25న ఆలయంలో టెండర్- కం - బహిరంగ వేలం

**పాల్వంచ టౌన్ జూలై22 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం– జగన్నాథపురం గ్రామములో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి)లో ఈనెల 25 శుక్రవారం రోజున మధ్యాహ్నం 2.00 గంటల నుండి దేవస్థానమునకు చెందిన( 2) ఏసీ ఫంక్షన్ హాల్స్ లీజు హక్కుకై ఆన్ లైన్ లో http://tender.telangana.gov.in%వెబ్ సైట్ లో లేదా దేవస్థాన కార్యాలయం లో తేది 02.07.2025 వరకు రూ 2000 /–లు చెల్లించి టెండరు దాఖలు చేసుకోవాలని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజినీకుమారి మంగళవారం తెలిపారు. కొత్త కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్ –1,2 లను, పాత కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్ –01,03,04, చీరలు ప్రోగుచేసుకునే లైసెన్స్ హక్కు, పూలు, పూల దండలు అమ్ముకునే హక్కు లీజులు, లైసెన్స్ హక్కులు పొందటానికి దేవస్థానం తరపున ప్రోగు చేసిన చీరలు అమ్మకం, పాత షాపు నెంబర్ –1 లోని బల్లలు, బొమ్మలు, ఇతర వస్తువులు అమ్ముకునేందుకు శ్రీ శివాలయంలోని కొబ్బరి చిప్పలు ప్రో గు చేసుకునే లైసెన్స్ హక్కు అప్పగించిన నాటి నుండి తేదీ 19.10.2025 వరకు కాల పరిమితికి గాను షీల్డ్ టెండర్ – కం బహిరంగ వేలం నిర్వహించనున్నారు. తేదీ 25. 07.2025 రోజున రూ 200 /–లు షెడ్యూల్ పొందాలన్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు షెడ్యూల్ నందు చూపబడిన విధంగా ధరవత్తు డి.డి జతపరిచి టెండర్ వేసి బహిరంగ వేలం పాటలో పాల్గొనాలన్నారు. పూర్తి వివరాలకు దేవస్థాన కార్యాలయం లో సంప్రదించాలన్నారు.

**ఈనెల 25వ తేదీన ఆలయంలో ఫీల్డ్ కొటేషన్స్**

అదేవిధంగా శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి )లో శ్రీదేవి శరన్నవరాత్రులు ( దసరా) సందర్భంగా వివిధ వస్తువులు సప్లయి/ ఏర్పాట్లు/ పనులు చేయుటకు ఫీల్డ్ కొటేషన్లు కోరుతున్నారు. 1) పెయింట్స్ ( పంచరంగులు ) వేయడానికి లేబర్ చార్జీలు,2) బు త్వికుల ఏర్పాట్లు, 3) ఋత్వికులకు వంట చేయటానికి, 4) భక్తులకు దాతలకు వంట చేయడానికి,5) డోలు సన్నాయి వాయిద్య కారుల ఏర్పాట్లను,6) దేవాలయాలు ఇతర చోట్ల పూల అలంకరణ, పూల దండలు సప్లై,7) ఉత్సవ వాల్ పోస్టర్స్, బుక్స్, పాంప్లెట్స్ ప్రింటింగ్ వంటివి అవసరాలు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తులను ఈనెల 25 రోజున మధ్యాహ్నం (1) ఒంటిగంట లోపు కార్యాలయం లో మధ్యాహ్నం రెండు(2.00) గంటలకు తెరిచి కొటేషన్లు ఖరారు నిర్వహించనున్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 6303408458 లు దేవస్థాన కార్యాలయం లో సంప్రదించాలని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజినీ కుమారి తెలిపారు.



# నేటి విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి


## బిపిడిఎస్‌యు నేత రాకేష్ పిలుపు



**తిరుమలాయపాలెం నవభూమి జూలై 22-** నేడు జరగబోయే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియ కళాశాలల బంద్ విజయవంతం చేయాలని పిడిఎస్యు పాలేరు డివిజన్ కార్యదర్శి మాజీ రాకేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు పాలేరు డివిజన్ కార్యదర్శి మాగి రాకేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి ఇంతవరకు తీసుకురాకపోవడం తీవ్ర నిర్లక్ష్యం అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖమంత్రి లేకపోవడం విద్యారంగం పట్ల ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ కనపరుస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, అధిక నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ,నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపు జరగబోయే బంద్ ను మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత కృష్ణాష్టమి ఊరేగింపు విశిష్టతపై ప్రచారం

**తిరుమలాయపాలెం నవ భూమి జూలై 22:**త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ఈరోజు "త్రైతసిద్ధాంత ప్రబోధసేవాసమితి ఇందూజ్ఞానవేదిక ఖమ్మంకమిటీ - గుండెపూడి కమిటీ" ల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం లోని పిండి ప్రోలు గ్రామంలో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించడం జరిగినది.శ్రీకృష్ణ భగవానుడి కి మాత్రమే ఊరేగింపు చేయాలి దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము... అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలి అని ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేయడం జరుగుతుంది అని, పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు. అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. (శ్రీ కృష్ణ పరమాత్మ ఊరేగింపు చేసిన గ్రామంలో ప్రకృతి వైపరీత్యాలు, రోగ బాధలు ప్రజలకు ఉండవు అని పూర్వం పెద్దలనెడివారు.కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- ఖమ్మం కమిటీ, గుండె పూడి కమిటీ ల అధ్యక్షులు, సభ్యులు సత్యం గారు, కుమార్ విజయమ్మ, మమత, చెన్న సుజాత, కవిత, కల్పన, ప్రహర్షిని, అలేఖ్య, ఉమేష్, సాయి చరణ్, అరుణ్, శ్రీను, అంజి, శ్రీనివాస్, ఈశ్వర్, సులోచన, అనిత, మమత, శైలజ, రోషిత, స్వాతి, ఉష, సుజాత లు పాల్గొన్నారు.







# మణుగూరులో కమ్యూనిటీ

# కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించిన డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి







**మణుగూరు జులై 22 నవభూమి ప్రతినిధి:** మణుగూరు మున్సిపాలిటీలో గల భగత్ సింగ్ నగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ లో భాగంగా ఆకస్మికంగా పోలీసులు తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి అపోహలకు లోనవ్వకూడదని, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరించినట్టు అనుమానం వచ్చిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కొత్తగా మీకు అనుమానం కలిగితే నిషేధిత వస్తువులు ఉన్న గంజాయి అమ్మిన మాకు వెంటనే తెలియపరచాలని, ప్రజల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని తెలిపారు. గంజాయి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మీ పిల్లలను ఎప్పటికప్పుడు మీరు గమనించాలని, గంజాయికి అలవాటు పడి యువత జీవితాన్ని నాశనం చేసుకుంటుందని, అలాగే గేమ్స్ ద్వారా యువత లక్షల రూపాయల కోల్పోతున్నారని వాటి వల్ల సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ కాంటాక్ట్ కమ్యూనిటీ ప్రోగ్రాం లో డిఎస్పి రవీందర్ రెడ్డి నగర వాసులకు వివరించారు. కాంటాక్ట్ కమ్యూనిటీ ప్రోగ్రాం తనిఖీల్లో భగత్ సింగ్ నగర్ లో పోలీస్ సోదాల్లో సరైన పత్రాలు లేని కారణంగా 42 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 25000 వేల రూపాయల విలువ గల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి రవీందర్ రెడ్డి తెలిపారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు చూపించి మీ వాహనాలు తీసుకుపోగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ నాగబాబు, అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, పినపాక ఈ బయ్యారం ఎస్సై సురేష్, మధు ప్రసాద్ మణుగూరు ఎస్సైలు రంజిత్, మనీషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు










**కొత్తగూడెం జులై 22 నవభూమి ప్రతినిధి:** నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం పాల్వంచ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, పాల్వంచ లో దంత వైద్య పరీక్షలను పాఠశాల విద్యార్థులకు రోహిణి ఫౌండేషన్ హైదరాబాద్ సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎం.హెచ్.ఒ డాక్టర్ జయలక్ష్మి విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థినుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం, ఇలాంటి దంత వైద్య శిబిరాన్ని నవ లిమిటెడ్ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జనరల్ మేనేజర్ సి.ఎస్.ఆర్. ఎమ్.జి.ఎం.ప్రసాద్ మాట్లాడుతూ నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో పాల్వంచ పరిధిలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్స్ పాల్వంచ, యానంబైలు, పూనుకుల, మండల పరిషత్ ఉన్నత పాఠశాలలు వికలాంగుల కాలనీ మరియు ఆర్సీ బంజర, శ్రీనివాస నగర్ కాలనీలలో ప్రభుత్వ పాఠశాలలోని సుమారు 1100 మంది విద్యార్థులకు దంతా వైద్య పరీక్షలు మరియు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోహిణి ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ రూరల్ కేర్ ఐరన్ హెల్తీ చైల్డ్ అనే కార్యక్రమంలో విద్యార్థినీలకు సంబంధించిన దంత పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ బి. రామారావు, పాఠశాల హెచ్.ఎం శ్రీమతి రమ, నవ లిమిటెడ్ మొబైల్ సైన్స్ సిబ్బంది రాజేశ్వరరావు, రాజేష్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# తల్లాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**తల్లాడ, నవభూమి, జూలై 22:** తల్లాడ మండల ప్రెస్ క్లబ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక సొసైటీ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుడిపల్లి నారాయణ (సాక్షి) ప్రధాన కార్యదర్శిగా మోదుగు జయరాజు (వెలుగు) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దుగ్గి దేవరా అజయ్ కుమార్ (ఆంధ్రజ్యోతి) ఎండి ముస్తఫా (నవ తెలంగాణ) గౌరవ సలహాదారుడిగా అప్పి రెడ్డి (శుభోదయం మీ టివి) ఉపాధ్యక్షులుగా షేక్ మొహరాజ్ (ప్రజా కలం) ప్రచార కార్యదర్శిగా గొడ్ల శ్రీనివాసరావు,(సామాజిక తెలంగాణ) సహాయ కార్యదర్శిగా గురిజాల నారాయణరావు, (నవ భూమి) రుద్రాక్ష నరసింహ చారి (దిశాపత్రిక) అద్దంకి సురేష్ (మన ప్రగతి) కోశాధికారిగా గొల్లమందల నాగబాబు (మనం న్యూస్) మేడి రాంబాబు (మన జ్యోతి) కార్యవర్గ సభ్యులు గా గుమ్మా నరేష్ (న్యూస్ ఇండియా) ఎస్ కే సైదా (17 న్యూస్) ఇస్నపల్లి బాబురావు (టీ న్యూస్) టి నవీన్ (నమస్తే తెలంగాణ) మేడి బసవయ్య (చార్మినార్ దినపత్రిక), కరుణాకర్ రెడ్డి (99 న్యూస్) తెల్లూరి చిన్న యేసు (నిజం న్యూస్) ఎస్కే సైదా (సౌమ్య న్యూస్) టీ కరుణాకర్. యు వెంకటకృష్ణ (టైం టుడే) అద్దంకి ప్రసాద్ (మెట్రో న్యూస్) పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొని సాక్షి నారాయణని ఎకగ్రీవంగా తల్లాడ ప్రెస్ క్లబ్ సభ్యునిగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో 32 మంది పాత్రికేయులు పాల్గొన్నారు.





# 26, 27 తేదీల్లో సిపిఐ జిల్లా మహాసభలు, టేకులపల్లి మండల కార్యదర్శి రాంచందర్



**టేకులపల్లి జూలై 22 నవభూమి ప్రతినిధి:** ఈనెల 26, 27 తేదీల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడవ మహాసభలు అశ్వరావుపేటలో జరుగుతాయని ఆ పార్టీ టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోతు రామచందర్ తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సమావేశంలో రామచందర్ మాట్లాడుతూ, పోరాటాలకు చారిత్రాత్మకమైన ప్రాంతం, అదేవిధంగా ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన అశ్వరావుపేటలో పార్టీ జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మహాసభలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల బాధ్యులు హాజరై విజయవంతం చేయాలని రామచందర్ విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో భవిష్యత్తు, ఉద్యమాల రూపకల్పన, జిల్లా అభివృద్ధి సాధన, కార్యాచరణను నిర్ణయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు అయిత శ్రీరాములు, ఎజ్జు భాస్కర్, గుగులోతు శ్రీను, కర్లపూడి సుందర్ పాల్, గుగులోతు సోనీ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుకు వారే కట్టుకునే స్వేచ్ఛనివ్వాలి

### ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఇచ్చే ఇసుక కూపన్లను లబ్ధిదారులకే ఇవ్వాలి

### గుండాల మాజీ సర్పంచ్ కొమురం సీతారాములు డిమాండ్



**గుండాల జులై 22 నవభూమి:** గుండాల మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నేరుగా లబ్ధిదారులు కట్టుకునేలా ప్రోత్సహించాలని, ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కుపనులను అధికారులు లబ్ధిదారుల కేనేరుగా అందజేయాలని గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు అన్నారు. మంగళవారం గుండాల మండల కేంద్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాను మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను కాంట్రాక్టర్కి ఇస్తే నాసిరకంగా కడుతున్నారని, ప్రభుత్వం ముగ్గులు పోసిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ముందుగానే లక్ష రూపాయలు బిల్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధరవాజు లెవెల్ కట్టిన వారికి రెండు లక్షలు మంజూరు చేసి, స్లాబ్ అయిన తర్వాత మరో రెండు లక్షలు చెల్లించి మొత్తం ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెల్లించాలని కోరారు.

# టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మాసభను జయప్రదం చేయండి



**కారేపల్లి, నవభూమి, జూలై 22:** ఈనెల 24న వైరా లో జరగనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా నాయకులు తాత శ్రీనివాసరావు కోరారు. ఈ సమావేశంలో కారేపల్లి మండలానికి చెందిన జర్నలిస్టులు హాజరయ్యారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు







**కొత్తగూడెం జూల్కె 22 నవభూమి ప్రతినిధి:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ స్టాల్సును, వారు తయారు చేసిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలించి మహిళలను అభినందించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహకాల గురించిన ప్రగతి నివేదికలను సభకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. దీనిలో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళల సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పలు మహిళాభ్యున్నతి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. గత పది సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేపట్టిందన్నారు.గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు పంపిణీ జరగలేదని, ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల సవరణలు, చేరికలు కూడా చేపట్టారన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల 10 వ తారీకు వరకు ప్రతి మండల కేంద్రంలో రేషన్ కార్డులు పంపిణీ పెద్ద ఎత్తుగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని, తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు కుటుంబాలు అభివృద్ధి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మహిళల శక్తిని గుర్తించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి,లక్ష్మీదేవి పల్లి,సుజాతనగర్,పాల్వంచ మండలాల్లో మొత్తం 2984 మహిళా సంఘాల లో 29,801 సంఘ సభ్యులు ఉండగా, బ్యాంకు లింకేజ్ ద్వారా 157 స్వయం సహాయక సంఘాలకు రూ 18 కోట్ల 27 లక్షలు, వడ్డీ లేని రుణాలు 2100 స్వయం సహాయ సంఘాలకు రూ.రెండు కోట్ల 36 లక్షలు. లోన్ బీమా పథకం ద్వారా 7 కి రూ.5,90, 448, ప్రమాద భీమపథకం క్రింద ఒకరికి కి రూ.10 లక్షలు, మహాలక్ష్మి పథకం ద్వారా పాల్వంచ మండలంలో ఒక బస్సుకు 69,468 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కూనంనేని చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస్, నాగ సీతారాములు, ఆర్ డి ఓ మధు, డీఎస్ఓ రుక్మిణి, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, తాసిల్దార్ లు కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి, మహిళా సంఘాలు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ మండల అధ్యక్షుడుగా ఇస్లావత్ నవీన్ ఎన్నిక





**తిరుమలాయపాలెం నవభూమి జూలై 22** తిరుమలాయపాలెం మండలానికి కొత్త నాయకత్వాన్ని అందిస్తూ ఇస్లావత్ నవీన్‌ను మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మంగళవారం మండల కేంద్రమైన తిరుమలాయపాలెంలో నిర్వహించిన సమావేశంలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నెబోయిన రమేష్ అధ్యక్షతన వహించారు.స్థానిక నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నెబోయిన రమేష్ మాట్లాడుతూ, బీఎస్పీ సిద్ధాంతాలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరవేయడంలో నవీన్ కీలక పాత్ర పోషిస్తారనే నమ్మకముందని తెలిపారు.బీఎస్పీని బలపరిచే దిశగా పాత పద్ధతులకు అనుకూలంగా పని చేస్తున్న రహస్య శక్తులపై ప్రజల్లోకి వెళ్లి,నేరుగా ప్రజాపోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

ఇస్లావత్ నవీన్ మాట్లాడుతూ,తనపై ఉంచిన నమ్మకాన్ని నెరవేర్చేందుకు విశ్వాసంతో పని చేస్తానన్నారు. బహుజన వాదం, సామాజిక న్యాయం, రాజకీయం ఀ ఈ మూడు లక్ష్యాల కోసం పార్టీ మార్గదర్శకత్వంలో ముందుకు సాగుతానన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి మట్టే నాగేశ్వరావు,అసెంబ్లీ ఉపాధ్యక్షుడు దుంపల సాయిచరణ్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే,మండల నాయకులు లెనిన్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభ లను జయప్రదం చేయండి

### జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్



**జూలూరుపాడు,జులై 22 (నవభూమి ప్రతినిధి)** భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ కోరారు. మంగళవారం సిపిఐ మండల కార్యవర్గ సమావేశం సందర్భంగా మాట్లాడుతూ జులై 26,27 తేదీలలో అశ్వరావుపేట శ్రీ శ్రీ కళ్యాణ వేదిక లో జరగనున్నట్లు తెలిపారు. డిశంబర్ లో శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దేశ నిర్మాణంలో బాధ్యతయుతమైనా పాత్రను సిపిఐ పోషించిందని దేశ జాతియోధ్యమ పోరాటంలో హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం కోసం సాయుధ పోరాటాన్ని నిర్వహించి వేల మంది అమరుల ప్రాణత్యాగం చేశారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా లక్షలాది ఎకరాల భూమి పంపిణీలో సిపిఐ ప్రధాన పాత్ర పోషించిందని తెలిపారు. గత పోరాటాలను సమీక్షించి, భవిష్యత్ కార్యాచణపై తీర్మానాలు చేయనున్నట్టు తెలిపారు. ఈ సభలకు కార్మిక కర్షక అసంఘటిత రంగ కార్మికులు హాజరై జయ ప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశం సీపీఐ మండల కార్యదర్శి గుండేపిన్ని వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి నాగుల్ మీరా,యాస రోశయ్య,ఎల్లంకి మధు, వలమల్ల సామేలు, పొన్నేకంటి వెంకటేశ్వర్లు,కిలారు ముత్యాలు,సిరిపురపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 24న వైరాలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా మహాసభ

**మంత్రులను,అధికారులను ఆహ్వానించిన ఐజెయు నేతలు**

**సభకు ఖమ్మం జిల్లా జర్నలిస్టులంతా తరలి రావాలని విజ్ఞప్తి**



**ఖమ్మం, నవభూమి జులై 22:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యుజె–ఐజెయు) జిల్లా మహాసభలు ఈనెల 24న వైరా పట్టణంలో జరుగుతున్నాయని ఈ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత్రికేయులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో కోరారు.ఈ మహాసభకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్,రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తోపాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపిలు,ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదిప్,జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్, టియుడబ్ల్యుజె (ఐజెయు ) రాష్ట్ర అధ్యక్షులు వీరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ ఇతర జాతీయ,రాష్ట్ర నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ సభకు వైరాలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు.మంగళవారం వైరాలో శభరి గార్డెన్ లో సభవేధికను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ను కలిసి వారిరువురిని విశిష్ట అతిధులుగా ఆహ్వానించడం జరిగిందన్నారు.అదేవిధంగా జిల్లా సమాచార ,పౌరసంబంధాల శాఖ అధికారి ఎండి గౌస్ అలీని కూడా అతిధిగా ఆహ్వానించామన్నారు.గడిచిన ఆరవై ఏళ్ళ నుంచి జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసం పోరాడుతున్న ఐజెయు మహాసభల్లో జర్నలిస్టులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,స్టేట్ కౌన్సిల్ మెంబర్ సామినేని మురారీ,రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు నర్వనేని వెంకట్రావ్,సీనియర్ జర్నలిస్ట్,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నల్లజాల వెంకట్రావ్, జిల్లా నాయకులు మైస పాపారావు, నగర అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్,జనార్ధన చారి,కోశాధికారి ఏలూరి వేణు,ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ ,బుర్రి శ్రీనివాస్ ,వైరా ఆహ్వాన కమిటి అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి రాజారావు, ఎన్ టి వి శ్రీను,ఐ న్యూస్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో ఘనంగా బోనాల జాతర సంబరాలు

**ఖైరతాబాద్ జూలై 22 (నవభూమి ప్రతినిధి)–** పటాన్‌చెరు ముదిరాజ్ బస్తీ లో శ్రీ పోచమ్మ, దేవాలయాల్లో బోనాల జాతర పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ ధర్మకర్తలు. ఆషాఢ మాసం పూర్తి కావస్తుండటంతో పటాన్‌చెరులో బోనాల సంబురాలు అంబరాన్ని అంటాయి. ఉదయం నుండే ఆలయం భక్తజనంతో కిటకిటలాడాయి, రాజకీయ పెద్దలు, ప్రముఖులు అమ్మవారికి ప్రత్యేక బోనం సమర్పించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బోనాల జాతర సందర్భంగా ఆలయ పరిసరాల ప్రాంతంలో దారి పొడవున విద్యుత్తు కాంతులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పటాన్ చేరు పట్నం వాసులు అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలను సమర్పించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువుకు చెందిన యువ పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు చిట్ల కుందన్, కార్తిక్ ముదిరాజ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనాన్ని సమర్పించి తమ తమ మొక్కులు చెల్లించారు..ఆషాడ మాసంలో జరిగే బోనాల జాతరలు, సంబరాలు తెలంగాణలో అద్దం పట్టే మన సంస్కృతి పూర్వీకుల నుండే సంస్కృతీ సంప్రదాయ ప్రతీకగా జరుపుకునే బోనాల జాతర..... సనాతన ధర్మం అన్నిమతాలకు మూలం– పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు అన్నారు.

# మైలారం విద్యార్థులకు ఉద్దీపకం-2 పంపిణీ

**గుండాల జులై 22 నవభూమి:** మైలారం పాఠశాల గిరిజన బాల బాలికలకు ఉద్దీపకము పుస్తకం–2 పంపిణీ చేశారు.

అనంతరం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జోగ రాంబాబు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ భద్రాచలం పరిధిలోగల ప్రభుత్వం గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న, గిరిజన బాలబాలికలలో విద్యపట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, వారిలో సృజనాత్మకత, అధ్యయన నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ మార్గదర్శ కత్వంలో ఉద్దీపకము–2ను రూపొందించారు. ఈ పుస్తక రూపకల్పనలో పాలుపంచుకొని, తమ అనుభవాన్ని, ఆలోచనలను కలిపి వినూత్నంగా రూపొందించిన డిడి మణెమ్మ కి, ఏసిఎంఓ రమేష్, పిఎంఆర్ సి

**ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు**

సిబ్బందికి, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పిల్లల బాషా నైపుణ్యం, అభివ్యక్తి సామర్థ్యం, పాఠశాల పఠనపు నైపుణ్యాల మెరుగుదల కోసం ఈ పుస్తకం ముఖ్యమైన సాధనంగానిలుస్తుంది. గిరిజన విద్యార్థుల భవిష్యత్ కు దిక్సూచి అయ్యేలా ఉంటాయని, గ్రామీణ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇది గొప్ప సదవకాశంగా నిలుస్తుందని భావిస్తున్నాం, మా పాఠశాల తరఫున ఐటిడి ఏ భద్రాచలం విద్యాశాఖాది కారులందరికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమం సహోపాధ్యాయులు గుగులోత్ కుమార్ రాజా పాల్గొన్నారు.





# ప్రభుత్వాలు మత్తు పానీయాలకు యువతను ప్రేరేపిస్తున్నాయి

- **కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**
- **పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వి అజయ్**




**పాల్వంచ జులై 22 నవభూమి ప్రతినిది:** యువజనులను ప్రాధమ్యంతో ఈ దేశ జాతీయోత్పత్తిని పెంచి, సగౌరవంగా నిలబెట్టాల్సిన స్థితిలో గంజాయి, డ్రగ్స్, మత్తు పానీయాలతో యువతను ప్రభుత్వాలు ప్రేరేపిస్తున్నాయని ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ మంగళవారం పాల్వంచ మండల కేంద్రంలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతిశీల యువజన సంఘం జనరల్ కౌన్సిలింగ్ సభ లో అన్నారు. ఈ జనరల్ కౌన్సిలింగ్ సభకు అధ్యక్షులుగా ధారావత్ దేవా, పూనెం మంగయ్య అధ్యక్షత వహించగా, జెండా ఆవిష్కరణ సంఘం జిల్లా అధ్యక్షులు ధారావతి దేవ చేశారు. అనంతరం సభ ప్రారంభంలో అమరవీరుల సంతాప సభ తీర్మానం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వి అజయ్ మాట్లాడుతూ సమాజ మార్పులో అభివృద్ధిలో అగ్రభాగాన నిలబడే యువతను ఈ దేశ పాలక వర్గలు విస్మరిస్తున్నాయని, యువతను పాపన, నవ జీవన, బృందావన నిర్మాతలుగా మలచాల్సిన ప్రభుత్వాలు నిరుద్యోగ యువకులుగా నిలబెడుతున్నాయన్నారు. దేశ జనాభాలో 40 శాతానికి పైగా యువతి, యువకులు ప్రాబల్యం కలిగి ఉండి కూడా ఆకలి సూచీ పట్టికలో అగ్ర భాగాన ఉన్నామన్నారు. నిద్రలేస్తూనే దేశభక్తి రసాల్ని పిండే పాలకులు, యువత ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. ప్రతి ఎన్నిక సందర్భాలలో ఉచిత వాగ్దానాలు, ప్రగల్భాలూ పలుకుతూ పబ్బం గడుపుతున్నారని, కానీ నిజమైన ఆచరణ, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం కనీస స్పృహ లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. యువకుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను నిషేధించాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామాలలో ప్రభుత్వ వైద్యులు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రతి ఏరియా ప్రభుత్వ హాస్పిటల్స్ లలో డాక్టర్స్, మందులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని, ప్రైవేట్, కార్పొరేట్ హాస్పటల్లో అధిక ఫీజులను అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలుపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని, యువకులకు గ్రంథాలయాలను నెలకొల్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సంఘ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు, కోర్సా రామకృష్ణ, మాట్లాడుతూ యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నుండి విముక్తి కావాలి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, వారి వైఫల్యాలను ప్రశ్నించకుండా యువతకు డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను బానిసలు చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. దేశంలో కోట్లాదిమంది యువకులు, ఉపాధి లేక రోడ్లపై నిరాశలై తిరుగుతున్నారని యువతకు ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు రూ.4వేలు భృతి చెల్లిస్తామని చెప్పి, చెల్లించకుండా కాలయాపన చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, ఉద్యోగ భర్తీలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఉద్యోగ క్యాలెండరు ప్రకటించినా, ఉద్యోగాలు మాత్రం భర్తీ చేయడం లేదన్నారు. కనీసం నిరుద్యోగ భృతి నాయనా అమలు చేయడం లేదని కాంగ్రెస్ పాలన రెండేళ్లు పూర్తి కావస్తున్న ఇకనైనా ప్రభుత్వం మేల్కొని నాటికి నిరుద్యోగ భృతి పై క్లారిటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ మత విద్వేషాలతో ప్రజల మధ్య వైరుధ్యాలు పెంచడం జరుగుతుందని దేశంలో రాష్ట్రంలో ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని, వారిని అడ్డుకోవడంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. యువత ఉద్యోగాలు లేక బెట్టింగ్లకు డ్రగ్సులకు బానిసలై తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ కొలువులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, నిత్యవసరకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, మహిళలపై అత్యాచారలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలకులు వైఫల్యం చెందారన్నారు. పాలకులు అనుసరిస్తున్న విధానాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం జనరల్ కౌన్సిలింగ్ నిర్వహించి నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా పూనమ్ మంగయ్య, కొరసా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా సనప కుమార్, సహాయ కార్యదర్శిగా ఏనుగుల సతీష్, కోశాధికారిగా కుంజా అర్జున్, కమిటీ సభ్యులు బాడిషా లక్ష్మణరావు, మూషిక లక్ష్మణ్ ఏనుగుల శాంతారావు వల్లోజీ చంద్రశేఖర్, బానోత్ జగదీష్ లను ఎన్నుకున్నారు. ఈ సభలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పాల్వంచ డివిజన కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, పార్టీ అనుబంధ సంఘం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్, జాటోత్ కృష్ణ, కల్లూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

